ప్రజాశక్తి

Vol. 2, no. 3

(Jan. 27, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 3

(Jan. 27, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

6 పేజీలు : 0-1-6

PRAJASAKTI

ప్రజాశక్తి

Regd. No. M [illegible]

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
కుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

అంతర్జాతీయ పార్టీలో
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 27-1-43 బెజవాడ | సంచిక 3

వి శ రా జ కీ యా లు

★ ప్రభుత్వమే ఆహారపదార్థాలు కొని అమ్మించుతుందట!

[illegible] 21 వ తేదీని బ్రిటిష్ పార్లమెంటు [illegible] ప్రశ్నలకు అమెరీ జవాబిస్తూ, ఇండియాలో ఆహార పదార్థాల సమస్య ఎంతో ఆందోళనకు [illegible] అంగీకరించారు. వాటి ధరలు పెరుగుటకూ, అనేక ప్రదేశాలలో అవి దొరక్కపోవడానికీ కారణం, దుర్మార్గతనం, సైన్యావసరాలు, పంటలు పాడవడం, అని అమెరీ చెప్పారు. కాని, [illegible] కావు. ప్రస్తుతం ప్రభుత్వ [illegible] కంట్రోలు పద్ధతే ఆహార పదార్థాల [illegible] ప్రధాన కారణం. సరుకుల సప్లయిని నియ [illegible] చేయకుండా, ధరలను మాత్రం [illegible] చేయడంవల్ల సరకు మార్కెట్టు [illegible], దొంగ మార్కెట్టులో విపరీత [illegible].

దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి గాని, రేషనింగ్ పద్ధతిని అమలుపరచడానికిగాని, నేటి సామ్రాజ్యవాద ప్రభుత్వం సామర్థ్యంలేదని విషయం దీన్నిబట్టి స్పష్టం. ప్రజలకు, [illegible], అనుకూలమైన పద్ధతిలో యీ సమస్యను సామ్రాజ్యవాదులు పరిష్కరించ [illegible] ప్రజాప్రతినిధులతో గూడిన జాతీయప్రభుత్వమే సరియైన పద్ధతిలో పరిష్కరించ గల్గుతుంది. [illegible] కరువుపరిస్థితులలో దేశం దగ్గర [illegible] పానిస్థుల దాడికి గురియై, చిన్నా [illegible] ప్రభుత్వాన్ని ఎన్నడూ ఎదు [illegible] ప్రజాఐక్యత ద్వారా ఈ భీకరసమస్య [illegible] పరిష్కరించుకొన గల్గుతారు.

గోధుమల సరఫరాకు యేర్పాట్లు

ఇండియా ప్రభుత్వం కూడా యీ ఆహారపదార్థాల సమస్యవల్ల ఎంతో ఆందోళన పడుతున్నట్లు ఒక ప్రకటన గావించింది. అనేక ప్రదేశాలలో గోధుమల కొరత యేర్పడిందనీ, ఇతర ఆయధాన్యాల కొరత లేదనీ, ఆ ప్రకటనలో వుంది. వచ్చే రెండు, మూడు నెలలలో ఇండియాకు గోధుమలు తగినన్ని దిగుమతి చేయించుతామనీ, పంజాబువంటి ఎక్కువ పంటపండే రాష్ట్రాలనుండి ప్రభుత్వమే గోధుమలువగైరా ఆయధాన్యాలుకొని, అవసరమైన రాష్ట్రాలకు సప్లయి చేయించుతామనీ, ప్రభుత్వ ప్రకటనలో వుంది. ఈ ఆయధాన్యాలు మళ్ళీ దొంగ వ్యాపారస్థుల చేతులలో పడకుండా ప్రభుత్వాధికారులే కొంతమంది ని నియమించి వారిద్వారా తక్కువధరలకు అమ్మించుతారట. ఈ సాకుతో ప్రభుత్వం గుత్త వ్యాపార పద్ధతి (మోనాపలీ) ని ప్రవేశపెడితే, తిరిగి [illegible] మరొక రూపంలో ప్రవేశపెట్టినవారౌతారు. [illegible] ఇప్పుడు నిల్వ ఉంచుకున్న దొంగ వ్యాపారస్థులపై కఠినమైన చర్య తీసుకొనకపోతే, దొంగవ్యాపారాన్ని ఆచరణలో అరికట్టకపోతే, ప్రభుత్వాధికారులకు అమ్మేవారెవరుంటారు? ఎప్పటికైనా ధరలు పెరగకుంటాయా? అనే [illegible]తో యీ తిండిదొంగలు స్టాకులమికను రహస్య గిడ్డంగులలోనే ఉంచుకుంటారు. ఈలోగా దేశం మలమల మాడి చావవలసిందే.

"ఇండియాలో కరువు"

పై శీర్షికతో "న్యూ స్టేట్స్‌మన్ అండు నేషన్" పత్రిక (లండన్) ఒక వ్యాసం వ్రాసింది. "ఇండియాలో కాంగ్రెసుకంటె బలవత్తరమైన శత్రువు (ఆహారసమస్య) బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎదుర్కొంటూంది." అని ఆ పత్రిక వ్రాసింది. ప్రభుత్వం చూపెట్టే కారణాలు సరియైనవి కావనీ, అధిక లాభాలతో కొవ్వెక్కిన దొంగ వ్యాపారస్థులపై కఠిన చర్య తీసుకోవాలనీ, స్టాకులన్నింటినీ ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకొని, చౌక ధరలకు వాటిని అమ్మించే యేర్పాట్లు చేయాలనీ, ఆ పత్రిక సూచించింది. అన్నిటికంటె పంపకమే ప్రధానసమస్య అని గుర్తించింది.

ఆర్డినెన్సులకు కాలపరిమితి రద్దు

ఆహార సమస్య విషయంలో సామ్రాజ్యవాదులనుసరిస్తున్న యీ వినాశకర పంథామే. ఇతర రంగాలలో క్రొత్తరూపాలు దాలుస్తోంది. ఇండియా చట్టంయొక్క 72 వ నిబంధన ప్రకారం, ప్రతి ఆర్డినెన్సు 6 నెలలు మాత్రమే అమలులో వుంటుంది. కాని, గవర్నర్ జనరల్ దీనికి విరుద్ధంగా, పై కాలపరిమితిని ధిక్కరించి ఆర్డినెన్సుల నమలుపరుస్తున్నారు. మిలిటరీ సర్వీసు, మొదలైన విషయాలకో దీనిప్లినరీచర్యలకుమాత్రమే మినహాయింపు ఉంటుందని పార్లమెంటు చర్చలో 3 వ సబ్-సెక్షన్‌ను గురించి అమెరీ హామీ యిచ్చినప్పటికీ, వైస్రాయి ప్రతి ఆర్డినెన్సుకీ యీ మినహాయింపును వర్తింపజేస్తున్నారు.

కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

మార్షల్ లా పరిపాలన

సింధురాష్ట్రంలో యెరుకలు, యానాదులవంటి "క్రిమినల్ ట్రైబ్సు" హుర్‌జాతి ప్రజలున్నారు. వీరిని సరియైన మార్గంలో పెట్టి, జీవనాధారం కల్పించడం బ్రిటిష్ నిరంకుశాధికారులకు చేతకాదు. కొన్ని నెలలక్రితం అనేకచోట్ల మార్షల్‌లాను ప్రవేశపెట్టి జంతువుల్ని వేటాడినట్లు వేటాడి, అనేక వందల మందిని పట్టుకున్నారు. సుమారు 3000 మంది హుర్‌జాతి స్త్రీలకు రెండు పెద్ద శిబిరాలు నిర్మించి, వారిని పోలీసు నిగాలో పెట్టారు. ఈ మార్షల్ లా అధికారులు హుర్‌జాతి ప్రజలపై మాత్రమేకాదు; సత్యాగ్రహుల్ని సహితం కొరడా దెబ్బలకు గురి చేస్తున్నారు. ఒకసారి 300 మంది స్కూలు విద్యార్థులకు 3 మొదలు 6 వరకు దెబ్బల శిక్ష విధించబడింది. 11-14 సంవత్సరాల వయస్సులోవున్న పసిపిల్లలను 18 దెబ్బల చొప్పున కొట్టారు. నగరసంకీర్తనం చేసిన కొందరు పిల్లలకు శిక్ష కొరడా దెబ్బలు. హేమల్ కలానీఅను 20 సంవత్సరాల వయస్సుగలవిద్యార్థి రైల్వేపట్టాల అడ్డబద్దీలు తొలగించడానికి ప్రయత్నించి నందుకు మార్షల్ లా అధికారులతనిని ఉరితీశారు. హిట్లర్ సహితం బ్రిటిష్ సామ్రాజ్యవాదులవద్ద నేర్చుకోవలసిన పాఠాలు ఉన్నాయన్నమాట!

ఇల్లువిప్పి పందిరి

గత అక్టోబరులో బొంబాయి ప్రభుత్వం జారీచేసిన స్పెషల్ కోర్టుల ఆర్డినెన్సును బలపరుస్తూ, బొంబాయి హైకోర్టు ఒక తీర్పు చెప్పింది. అందులో, జపాన్ దురాక్రమణయొక్క ప్రమాదం ఎక్కువ కావడంవల్ల అరాజకోద్యమం దేశమంతా వ్యాపించుతూన్నందున "ప్రజల క్షేమం నిమిత్తం వ్యక్తుల స్వేచ్ఛను అరికట్టవలసియుంటుం"దని జడ్జీలు వ్రాశారు. "ప్రజలక్షేమం" అనే మాటకు బదులు "సామ్రాజ్యవాదుల క్షేమం" అనే మాటను చేర్చితే, ఈతీర్పు సరియైనదే! "యిల్లు విప్పి పందిరి వేసే" దద్దమ్మ లనిపించుకున్నారు ఈ జడ్జీలు.

జాతీయ పతాకంపై నిషేధం

మ్యునిసిపల్ బిల్డింగులపైన, ఇతర లోకల్‌బోర్డు కార్యాలయాలపైన, జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించ కూడదని మద్రాసు ప్రభుత్వ మొక ఉత్తరువు జారీచేసింది. ఇట్టి ఉత్తరువులు ప్రజల జాతీయ భావాలను ఏ మాత్రం నాశనం చేయకపోగా, ఎక్కువచేస్తాయను సామాన్య సూత్రాన్ని మద్రాసు ప్రభుత్వం గ్రహించలేకపోవడం శోచనీయం.

అబద్ధాల పంచాంగం

భారతదేశంలో బ్రిటిషు సామ్రాజ్యవాదులవలంబిస్తూన్న వినాశకర పద్ధతిని నిరసిస్తూ, అమెరికాలో అనేకమంది ప్రముఖులు ఆందోళన గావిస్తూన్న సంగతి జగద్విదితం. ఈ ఆందోళనకు ప్రతిగా, బ్రిటిషు అధికారవర్గం "ఇండియాను గురించి 50 సంగతులు" అనే ఒక కరపత్రాన్ని అమెరికన్ ప్రజలకై ప్రచురించారు. అందులో, భారతీయులే పరిపాలనను నిర్వహించుకుంటున్నారనీ, ఇండియాలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి పొందుతున్నాయనీ, 1900 సంవత్సరం తరువాత ఇండియాలో కరువు కాటకాలు లేవనీ, తనకు కావలసిన యుద్ధ పరికరాలలో 100 కి 90 వంతు ఇండియాలోనే తయారౌతున్నాయనీ, గ్రాడీ కమీషన్ యొక్క సిఫారసులలో చాలా భాగం యిదివరకే ఆచరణలో పెట్టబడ్డాయనీ, మొదలైన పచ్చి అబద్ధాలు అమెరికన్ ప్రజలకు చెప్పి, వారిని మోసం చేయడానికి బ్రిటిషు ప్రభుత్వం పూనుకుంది.

అమెరికన్ ప్రజల వాంఛ

కాని, అమెరికన్ ప్రజలు యిట్టి అబద్ధాల పంచాంగాలను నమ్మేస్థితిలో లేరు. అవివారి పట్టుదలకు దాఖలా. "ఇండియా అంతటి పెద్దదేశాన్ని ప్రజల పూర్తి సహకారం లేకుండా బ్రిటిష్ - అమెరికన్ సేనలు రక్షించలేవు." అని "ఆమెరేషియా" పత్రిక వ్రాసింది. అమెరి[illegible] కన్లు [illegible] పరిష్కరించడానికి పూనుకోవాలని [illegible] దనీ, ఈ అవకాశాన్ని జారవిడిస్తే, [illegible] తీయతం జరుగుతుందనీ, [illegible] పత్రికలో వ్రాశారు. బ్రిటిష్‌ప్రభుత్వం [illegible] అధికారాన్ని స్వాధీనం చేస్తే, ఇండియా [illegible] రాజ్యాలకు సహకారం చేసియుండేవా [illegible] పత్రిక వ్రాసింది.

ఇటీవలిరంగా చైనాలో భారతీయులవల్ల [illegible] ఎక్కువగా ఉన్నదనీ, రాజకీయ [illegible] చైనావారు విపరీతమైన చీకాకు పడుతున్నారనీ [illegible] ప్రభుత్వప్రతినిధి అయిన జనరల్లాదానే తెలియజేశారు.

విచ్చిన్న కారులు

మన స్వాతంత్ర్య కాంక్షయొక్క అంతర్జాతీయంగా ఎంత పలుకుబడి వున్నప్పటికీ, మనదేశంలో [illegible] రాజకీయపార్టీలు జపాన్ ప్రమాదాన్ని [illegible] ఐక్యతతో ముందడుగు వేయకపోతే, ప్రయోజనం లేదు! నాగపూర్‌లో హిందూమహాసభ [illegible] దైన [illegible] ఉపన్యసిస్తూ, పాకిస్తాన్ వివాదాన్ని [illegible] బ్రిటిష్ ప్రభుత్వమేననీ, ఆ వివాదాన్ని [illegible] రించడం దాకా దేశంలో ఐక్యతను సాధించలేమనీ చెప్పారు. సంస్థానాధీశ్వరుల దోపిడీలో [illegible] సంపాదించిన సర్ సి. పి. రామస్వామి అయ్యర్ మద్రాసులో ఉపన్యసిస్తూ, బలమైన కేంద్రప్రభుత్వం లేకపోతే, మన దేశంలో ఏ సమస్యనూ పరిష్కరించలేమనీ, పాకిస్తానీలుకూడా దేశంలో ఐక్యతను కోరుకున్నారనీ, చెప్పారు. లిబరల్ పార్టీ నాయకుడైన శ్రీనివాసశాస్త్రి కూడా మద్రాసులో ఉపన్యసిస్తూ, ఇండియాలో బలమైన ఫెడరల్ ప్రభుత్వం [illegible] రేపిష్యత్తు [illegible] (విదేశీ [illegible]) రాష్ట్రీయప్రభుత్వం [illegible] వీరు, దేశం "ఐక్యత" పేరుతో దేశాన్ని [illegible] రాజకీయపక్షాల [illegible] ప్రమాదం [illegible] ఉందనీ, జాతీయ ప్రభుత్వాన్ని [illegible] బ్రిటిష్ ప్రభుత్వంనుండి అధికారాన్ని రాబట్టుకోవాలని వాదిస్తున్నారు. కాని, కలకత్తా, చిట్టగాంగ్, [illegible] మొదలయిన ప్రదేశాలు జపాన్ [illegible] గురి అయాయి. సైన్యంతో దండయాత్ర చేసినా, [illegible] ద్వారా భీభత్సం వ్యాపింపజేసినా, జపాన్ దురాక్రమణదారులు భారతీయులకు ప్రబలశత్రువులు. దేశ [illegible] యొక్క అవసరం నానాటికి ఎక్కువ అవుతోంది. [illegible] లేదు. దేశరక్షణకై జాతీయప్రభుత్వం ఉన్నప్పుడే, మన ఆహార సమస్యనుకూడా పరిష్కరించుకొన గల్గుతాం. అట్టి జాతీయ ప్రభుత్వాన్ని సంపాదించడానికి సంపూర్ణమైన జాతీయైక్యత అవసరం.

జనవరి 15 వ [illegible]

రైతుసంఘ సభ్యత్వం

జిల్లా	సభ్యత్వం
విశాఖపట్నం	587
తూ॥ గోదావరి	3000
ప॥ గోదావరి	4281
కృష్ణా	24,663
గుంటూరు	11,616
నెల్లూరు	5451
చిత్తూరు	2560
కడప	1280
కర్నూలు	1475
అనంతపురం	600
మొత్తం	55,558

ప్రజాశక్తి

27-1-1943 బుధవారం

కమ్యూనిస్టులపై పోలీసుల దాడి

[illegible] డిఫెన్సు చట్టంక్రింద దొరకిన అధికారంతో పోలీసుల బుద్ధి తిరిగింది. జపాను ఫాసిస్టులు [illegible] దేశంపై బాంబులవర్షం కురిపించుతూ, దాడి వెడలటానికి సిద్ధంగావున్న సమయంలో, దేశరక్షణ నిమిత్తం ప్రజలను సమీకరించడానికి కృషిచేస్తున్న కమ్యూనిస్టులపై [illegible] దాడి తీవ్రమవుతూంది.

[illegible] నెల 19 వ తేదీ కాకినాడలో, భారత కమ్యూనిస్టుపార్టీ [illegible] కమిటీ సభ్యుడయిన కామ్రేడ్ సుందరయ్య నంచిని, జిల్లా కమ్యూనిస్టు ఆఫీసును, సోదా చేశారు.

[illegible] పేటలో 14 వ తేదీన, విమానదాడులనుండి [illegible] చేసుకోవాలో ప్రజలకు బోధించుతున్న కామ్రేడ్ [illegible] శాస్త్రి (ఏ. ఆర్. పి. ఇన్‌స్పెక్టరు)ని, కామ్రేడ్స్ [illegible] కృష్ణమూర్తి, యస్. వెంకటేశ్వర్లు, బి. హెచ్. వెంకటేశ్వరరావు, పోపూరి వెంకటేశ్వర్లుగార్లను, అరెస్టు చేశారు. పార్టీఆఫీసును సోదాచేసి, ఏ. ఆర్. పి. (విమానదాడి రక్షణ) సామాను, ఆఫీసు ఫైళ్లు, తీసుకుపోయారు. సబ్‌జైలులో కామ్రేడ్ [illegible] పోలీసులు కొట్టినట్లు కూడా వార్త వచ్చింది. దేశంలో [illegible] భాగంపై జపాన్ దుండగీడులు బాంబులు వేయునప్పుడు, [illegible] వాటినుండి రక్షించుకునే ఉపాయాలను బోధించడం, [illegible] వార్పుటకు స్టిరప్ పంపు ఉపయోగించడం నేర్పడం, ఏ విధంగా నేరమవుతుంది? ఈ పనులకు ఆటంకం పెట్టే [illegible] జపాన్ దురాక్రమణను ఎదుర్కోడానికి సాయపడు [illegible] ఎవరూ అనుకోరు.

పశ్చిమ గోదావరి, తణుకులో పోలీసులు 20 వ తేదీన పార్టీ ఆఫీసును సోదా చేశారు. ఆఫీసు రికార్డును, రైతు సంఘ పుస్తకాలను, తీసుకుపోయారు. అచ్చటవున్న కమ్యూనిస్టు పార్టీ, జిల్లాకమిటీ కార్యదర్శి, కామ్రేడ్ ఉద్దరాజు రామంను, జిల్లా రైతు సంఘ ఆర్గనైజరు, కామ్రేడ్ భూపతిరాజు లక్ష్మీనరసింహరాజు, విద్యార్థిసంఘ ఆర్గనైజరు, కామ్రేడ్ వరకాల పట్టాభిరామారావు, కామ్రేడ్ చిలుకూరు సుబ్బారావుగార్లను అరెస్టు చేశారు. సబ్‌జైలులో పెట్టారు. ప్రజలను దేశరక్షణకు సమీకరించుతూ, జపాన్ దుండగీడులను ఎదిరించడానికి ప్రజలను ఉత్సాహపరుస్తున్న కమ్యూనిస్టుల నాయకులను యీ విధంగా పోలీసులు ఎందుకు అరెస్టు చేయాలి? డిఫెన్సు చట్టం తమ చేతికి యిచ్చిన అధికారాలను దుర్వినియోగం చేయడం కాదా?

కామ్రేడ్ వేములపల్లి అంజనేయులుపై పోలీసులచే బనాయించబడిన అబద్ధపు కేసును విచారించి, ఏలూరు జాయింట్ మేజిస్ట్రేటు, రుజువు కాలేదని 22 వ తేదీన కొట్టివేశాడు. కామ్రేడ్ అంజనేయులు విడుదల చేయబడ్డాడు. కాని పోలీసులు యింతటితో వూరుకోలేదు. తిరిగి అరెస్టు చేసి సబ్‌జైలులో వుంచారు. కామ్రేడ్ దాట్ల సూర్యనారాయణరాజును (ప॥ గోదావరి జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు) ఈ 23 వ తేదీన బెజవాడలో అరుస్టుచేసి, సబ్‌జైలులో వుంచారు. కమ్యూనిస్టులను ఈవిధంగా పోలీసులు అకారణంగా అరెస్టు చేయడమెందుకు? ఈ కామ్రేడ్స్ యిద్దరిపైన వున్న వారంటులను, కమ్యూనిస్టుపార్టీపై నిషేధంతొలగించాక, రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మరల పోలీసులు అకారణంగా అరెస్టుచేసి, ప్రజలలో యీ కామ్రేడ్స్ చేస్తున్న దేశరక్షణ ప్రచారానికి ఆటంకాలు కల్గించుతున్నారు.

నూజివీడులో 22వ తేదీన, తాలూకా రైతుసంఘ ఆఫీసుకు వచ్చి, దానిపై ఎగురుతున్న కార్మిక కర్షక ఎర్ర జెండాను తీసుకపోయారు. నేడు ప్రపంచమంతటా ఫాసిస్టులకు ఎదురుగా, ప్రథమ శ్రేణిని నిలబడి పోరాడుతున్న కమ్యూనిస్టుల జెండాపై యీ పోలీసులకు కన్నెర్ర ఎందుకు? ఈ పోలీసు చర్యలు, ఫాసిస్టులకు వ్యతిరేకంగా పోరాడేవారికి బలం చేకూర్చవు. జపాన్ ఫాసిస్టులకు వ్యతిరేకంగా పోరాడవలసిన ప్రజలలో నిరుత్సాహాన్ని, ఉపేక్షాభావాన్ని కలిగించుతాయి.

అందుచే ప్రభుత్వం, భారతదేశాన్ని రక్షించాలంటే, జపాన్ దుండగీడులకు సాయపడే పోలీసుల యీ అధికార దుర్వినియోగాన్ని వెంటనే అరికట్టాలి. లేనిచో ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజాసమీకరణ [illegible] ప్రజలపై పోలీసు నిర్బంధాలు [illegible], జపాన్ దురాక్రమణదారులకు సులభమవుతుందనే సంగతి గుర్తించాలి.

ప్రజాశక్తి ఆదాయ వ్యయాలు

[జూన్ నుంచి డిశెంబరు ఆఖరువరకు]

7239- 6-6	చందార్ల నుండి	జమలు
3216-13-2	ఏజంట్ల నుండి	
8- 0-0	విరాళాలు	
3- 8-0	అడ్వర్‌టైజుమెంట్లు	
10467-11-8		

ఖర్చులు	ప్రింటింగు	1472- 5-0
	ఆఫీసు	713-11-10
	పేపరు	6684-13-0
	బ్లాకు	56-14-0
	పోస్టేజి	1145-11-0
	పార్శెల్సు	142- 9-0
	అడ్వర్‌టైజుమెంట్లు	3- 2-0
	అద్దెలు	135- 0-0
	అలవెన్సులు	550-13-6
		10904-15-6
		10467-11-8
	ఆరునెలలకు నష్టం—	437- 3-8

లెనిన్ డే ఫండు

(జమా - ఖర్చులు)

179- 8-3	విశాఖపట్నం జిల్లానుండి		జమలు
1688- 8-0	తూర్పుగోదావరి	,,	
5719- 0-0	పశ్చిమగోదావరి	,,	
18689-13-10	కృష్ణా	,,	
20474-14-9	గుంటూరు	,,	
6276- 2-6	నెల్లూరు	,,	
104-15-0	చిత్తూరు	,,	
546- 0-0	అనంతపూర్	,,	
100- 2-0	కడప	,,	
184- 0-0	కర్నూలు	,,	
193- 8-0	వైశ్యకామ్రేడ్స్		
700- 0-0	ఇతరప్రదేశాలు		
25141- 0-0	రాష్ట్రకమిటీ		
79997- 3-4			
48318- 2-3			
31679- 4-1	నిలవ		

ఖర్చులు	ప్రెస్	7500- [illegible]
	పార్టీఆఫీసుకు	[illegible]
	జిల్లాలకు అడ్వాన్సులు	3724- [illegible]
	సెంట్రల్‌కు పంపినది	34000- [illegible]
		[illegible]

వీరమరణం చెందిన యోధులకు జోహారులు

ప్రపంచ సంగ్రామంలో ఫాసిస్టు మూకలకు ఎదురుగా నిలబడి పోరాడుతూ ప్రజారాజ్యాన్ని స్థాపించడానికి ప్రాణాలర్పించిన యోధులకు, అజ్ఞాత వీరులకు మా జోహారులు.

సామ్రాజ్యవాదుల నిర్బంధ విధానంక్రింద, రహస్య దినాల జీవితంలో అనుభవించవలసిన నిక్రుష్టాలకు బలియై మరణించిన దేశీయ కమ్యూనిస్టు వీరులకు మా జోహారులు. ఆంధ్రపార్టీ సభ్యులై తమ కర్తవ్యాన్ని పాలించుతూ ప్రాణాలు గోల్పోయిన కామ్రేడ్స్ చావల వెంకటేశ్వరరావు, పర్వతనేని వెంకటేశ్వరరావు, చింతం సత్యనారాయణరావు, ప్రభల కృష్ణమూర్తి, రేపాక సూర్యనారాయణ తదితర అజ్ఞాత వీరులకు ఆంధ్రరాష్ట్ర కమిటీ ప్లీనం జోహారులు లర్పించుతోంది.

వారు ఏ మహదాశయాల కొరకు తమ అమూల్య జీవితాల నర్పించారో; ఆ ఆశయాల సిద్ధికొరకు ద్విగుణీకృత ఉత్సాహంతోనూ, పట్టుదలతోనూ పనిచేస్తామని ప్రతిజ్ఞ చేస్తోంది.

జైళ్లలో మ్రగ్గుతున్న కామ్రేడ్సుకు అభివందనాలు

సామ్రాజ్యవాదుల నిర్బంధానికి గురియై జైళ్ళలో [illegible] కాలం తరబడి మ్రగ్గుతున్న కామ్రేడ్సుకు [illegible] వ్యంతన దినాలలో ఆగష్టు 9 వ తేదీ తరువాత [illegible] జైళ్ళలో [illegible] కామ్రేడ్సుకు రాష్ట్రకమిటీ ప్లీనం [illegible] వందనాలు తెలుపుతోంది. జపాన్ దుండగీడులు [illegible] దేశంపై దండెత్తనున్న సమయంలో ప్రజల [illegible] మాతృదేశరక్షణకు తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని తహతహలాడుతున్నందుకు జైళ్ళలోని కామ్రేడ్సుకు, అజ్ఞాతవాసం అనుభవించుతున్న కామ్రేడ్సుకు అభివందనాలు.

ప్రజలందరి సహాయంతో మిమ్ములను విడుదల చేయించడానికి కృషిచేస్తామని రాష్ట్రకమిటీ ప్లీనం శపథం చేస్తోంది.

[illegible] సమస్య

ఎక్కడికి తగిన ట్లక్కడ పరిష్కారవిధాన మవసరం

[illegible] పట్టణాలలో [illegible] కొద్దిగా అద్దెంపైన [illegible] కాబట్టి పట్టణాల [illegible] సమస్య, ఆహారపదార్థాల సప్లయి, వాటి పంపక [illegible] ఈ సమస్యకు ఇంకా [illegible] వుంటాయి. [illegible] తరవాత మార్గాలు [illegible] (వీటిని గూర్చి గత [illegible])

వాలంటీర్లు

[illegible]

2. ప్రభుత్వంగాని, మునిసిపాలిటీగాని పట్టణంలో అన్ని ప్రాంతాలలోనూ, ప్రజల కందుబాటులో వుండేటట్లు షాపు లంగళ్లను, ఆహారసంఘాలచే అంగీకరింపబడిన వ్యక్తులచే తెరిపించాలి. ఈ అంగళ్లకు తగినంత స్టాకు సప్లయి అగునట్లు ఆందోళన చేయాలి.

3 స్టాకు లన్నిటినీ పబ్లికు గిడ్డంగులలోనే నిల్వ చేయించాలని ఆందోళన చేయాలి. ఈ స్టాకుల వ్యాపారుల స్వంత ఆస్తియేయైనా, ఆ స్టాకులను మాయంచేసి, దొంగమార్కెట్లను సాగించకుండా ఉండడానికి యీ ఏర్పాటు వీటిపై తనిఖీ అధికారం ఆహార సంఘాలకుండాలని ఆందోళన చేయాలి.

ఇదివరలో తెలియపరిచినట్లు కుల మతాలతోనూ, వయస్సుతోనూ నిమిత్తంలేకుండా, పనిచేయ ముందుకు వచ్చే అందరను వాలంటీర్లుగా చేర్చుకోవచ్చును. కార్మికులు, విద్యార్థులను కూడా వాలంటీరు దళాలలో చేర్చుకోవచ్చును. వారు సాయంత్రం 6 గంటలనుండి 8 గంటలవరకు ఉపయోగపడగలరు. వారికి కేవలం బాడ్జిలు వుంటే చాలును. పార్టీ వాలంటీర్లయిన సుత్తీ, కొడవలి బాడ్జిలున్నూ, ఆహార సంఘ వాలంటీర్లయిన సరకుల మాదిరుల బాడ్జిలున్నూ ధరించవచ్చును.

వాలంటీర్ల విధులు క్రిందటి సంచికలో తెల్పబడ్డవి. వాలంటీర్లకూ, ఆహార సంఘానికి సంబంధం యెటువంటిదో చూడాలి. వాలంటీర్లు 4 గురు కలిసి ఒక దళంగా యేర్పడాలి; ముగ్గురు సభ్యులు, ఒకరు దళాధిపతి. దళముల న్నిటిపైన కమాండరు ఉంటాడు. దళాధిపతి తక్కిన ముగ్గురను నియమిత ప్రదేశంలో కలుసుకొని, వారు పనిచేసే స్థానానికి తీసుకుపోవాలి. ప్రతిరోజూ పని పూర్తియైన పిమ్మట ఒకచోట సమావేశమై, ఆ దినం కార్యకలాపాన్ని గూర్చి చర్చించుకొన్న పిదప దళాధిపతి ఒక రిపోర్టును తయారు చేయాలి. కమాండరు మరునాడు అన్ని దళాలవద్దకు పోయి, రిపోర్టులను వసూలు చేసుకొని, ఏకైక రిపోర్టును తయారుచేసి ఆహార సంఘానికి అందీయాలి.

ధూలియాపాఠం

ధూలియా (మహారాష్ట్రం)లో గత నెల 31 వ తేదీన జరిగిన దోపిడి రిపోర్టు [illegible] (17-1-43 పీపుల్సువార్‌లో ప్రకటించబడింది) వాలంటీర్లయొక్క అవసరం తెలుపుతుంది. ధూలియా కమ్యూనిస్టులు బలంగావున్న బస్తీ. అచ్చట పార్టీ 200 మంది వలంటీర్లు గల రెడ్‌గార్డును నిర్మించింది. ఈ వాలంటీర్లు బస్తీలో ఆహార పదార్థాల అమ్మకం సక్రమంగా జరుగుతున్నట్లు చూస్తున్నారు. సరుకులలో 80 % ఒక కంపెనీ మాత్రమే అమ్ముతోంది. ప్రభుత్వం వర్తకులకు లైసెన్సు పద్ధతి ప్రవేశపెట్టటంతో చిన్న దుకాణదార్లకు పర్మిట్లు దొరకలేదు. అందుచే వారిలో [illegible] పర్మిట్లు సంపాదించుటకై ప్రభుత్వంపై ఒత్తిడి తేదలచుకున్నారు. కాని ఏ విధంగా? గ్రామాలకు పోయి అర్భక ప్రజలను బస్తీకివచ్చి అల్లరి చేయమని ప్రోత్సహించుట ద్వారా.

వీరికి కాంగ్రెసు సోషలిస్టులు తోడయ్యారు. ప్రజలలో అంతఃకలహాలే విప్లవమని వీరి వాదన. పైగా కమ్యూనిస్టుల ప్రచారంవల్ల ధూలియాలో ఏ పోరాటమూ లేకపోయె. అందుచే ఆహార సమస్యపై అల్లర్లు జరుగుదేరదీయవచ్చునని వారి ప్లాను.

31 వ తేదీన ధూలియాలో సంత. అల్లరుల పుకార్లు అప్పుడే వ్యాపించాయి. అందుచే రెడ్‌గార్డ్సు బస్తీలో అన్ని ధాన్యపు దుకాణాల [illegible] ద్యూటీలో నిలబడ్డారు. మధ్యాహ్నం దోపిడి—కాంగ్రెసు సోషలిస్టుల భాషలో, అధికారంకొరకు విప్లవం—ప్రారంభమైంది. బస్తీలోని అల్లరిమూకలే ప్రారంభంలో పాల్గొన్నాయి. రెడ్‌గార్డ్సు అద్భుతంగా పనిచేసి, అనేక దుకాణాలను దోపిడీనుండి కాపాడి, సత్వరంలో చాలాచోట్ల అల్లర్లను అవగల్గారు. [illegible] కాని పోలీసులు లాఠీలు వీరిపైనెత్తి [illegible] వీరు తమ ప్రాణాన్ని వీడలేదు.

రాత్రి తిరిగి ప్రారంభమైంది దోపిడి. చీకటి అనరాదు [illegible], కాంగ్రెసు సోషలిస్టులుకూడా ఇందులో పాల్గొన్నారు. దాడీలు, సమ్మె ఉద్యోగులు, తాగుబోతులు, జూదగాళ్లు, వీధి సైన్యం, కాంగ్రెసు సోషలిస్టులు నడిపిన ఈ 'విప్లవంలో' కొల్లగొట్టబడ్డ షాపులు 60, 70; నష్టం మొత్తం 1,00,000 రూ॥ల ధాన్యం. దోచుకోబడ్డవన్నీ చిన్న దుకాణాలే. చివరకు చీపురుకట్టలు, కుండలు కూడా ఎత్తుకుపోబడ్డాయి. రెడ్‌గార్డ్సు మామూలుగానే పనిచేశారు. కాని కొద్దిమంది మాత్రమే కావటంవల్ల దోపిడిని పూర్తిగా ఆపటం వారికి శక్యంకాలేదు. అయినా ఆ రాత్రి ఎవరైనా ప్రజలకు సహాయం చేశారంటే, దోపిడీని ఆపుటకు ప్రయత్నించారంటే, వారు ఒక్క కమ్యూనిస్టులే, పోలీసులు ఆపుటకు ప్రయత్నించనూలేదు; ఆపనేలేరు కూడాను.

నేర్చుకోవలసిన పాఠం

ధూలియాలో జరిగిన దోపిడీవల్ల మనం నేర్చుకోవలసినదేమిటి? ప్రజలు ఆహార పదార్థాల సమస్యయొక్క భీషణ స్వరూపాన్ని గుర్తించనంత వరకు, దాన్ని పరిష్కరించటానికై ఐక్యం కానంతవరకూ, చిన్న దుకాణదార్లు దురాశలను వదలుకోనంతవరకూ, ఎక్కడనైనా ఇట్టిదోపిడీలు జరుగుతూవుంటాయి. కర్నూలు సంత సంగతి మనకు జ్ఞాపకముండే. మనకు ఇండికిబదులు దోపిడీలు సంభవిస్తాయి. ప్రజాసంఘాలన్నీ ఏకమై ఆహారసంఘాన్ని ఏర్పర్చి, బలీయమైన వాలంటీరు దళాన్ని నిర్మించుకొని పనిచేస్తే దోపిడీలు నివారించబడటమే కాదు; ఆహార సమస్యనే తృప్తికరంగా పరిష్కరిస్తాము.

డెల్టా గ్రామాల్లో

ఈ గ్రామాల్లో, ముఖ్యంగా ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలు, విశాఖ, నెల్లూరు జిల్లాలలో, డెల్టా గ్రామాలలో ధాన్యం కొరత సమస్య సాధారణంగా ఉండదు. కొరతలు ఉంటాయి కాని, అవిగ్రామాల్లో నిలవవు. కొద్దిమంది పెద్ద రైతులో, జమిందార్లో, మినహా ఇతర సామాన్య రైతులందరూ శిస్తు డబ్బు కొరకు, వ్యవసాయపు పెట్టుబడికొరకు, రుణాలపై వడ్డీ తీరుమానం కొరకు, తమ పంటలనమ్మివేయవలసి వస్తోంది. వారూ, వ్యవసాయ కూలీలూ కూడా, తిరిగి ధాన్యాన్ని కొనుక్కోవలసినస్థితి ఏర్పడుతోంది. అథవా చిన్నరైతులు తమకు సరిపడ్డధాన్యాన్ని ఉంచుకున్నా, వ్యవసాయ కూలీలకు ధాన్యం వుంచలేరు. కాబట్టి ఇట్టి పరిస్థితుల కనుగుణ్యంగా పనిచేయాలి.

ఆహార సంఘాలనూ, ప్రజారక్షణ దళాలనూ నిర్మించాలి అని చెప్పనవసరం లేదు. ఈ ఆహార సమస్యపైననే గ్రామ ఐక్యతను నెలకొల్పాలి. సమస్యను పరిష్కరించుటకై ఈ క్రింది విధంగా పనిచేయాలి.

(1) వ్యవసాయ కూలీలకు న్యాయమైన రేటు చొప్పున కూలి నివ్వాలి. కృష్ణాజిల్లా రైతు సంఘం తీర్మానించి, కొన్ని చోట్ల అమలులో పెట్టుచున్నట్లు ధాన్యం బస్తా 18 ఎన్ని రూపాయిలమ్మితే అన్ని అణాల చొప్పున కూలి యివ్వాలి.

(2) కరువు సమయాల్లోనూ, కూలిలేని రోజులలోనూ, గ్రామసమిష్టి ఉపయోగానికై ధాన్యాన్ని పోగుచేసి నిల్వచేసి [illegible] సమీకరంగా [illegible] వసూలుచేయవచ్చు. [illegible] వద్ద తీసుకోవచ్చు. [illegible] అప్పుల క్రిందగాని ధాన్యాన్ని [illegible] పక్కన [illegible] వడ్డీలేకుండాగాని [illegible] గాని, సేద్యానికి [illegible] అప్పుగా ఇవ్వవచ్చు. [illegible] సంఘాలుంచాలి. మిగిలిన ధాన్యాన్ని [illegible] 8 % కమీషన్ ఇచ్చి అమ్మించవచ్చును.

(3) రైతులందరూ తమకు, తమ కుటుంబాలకు సంవత్సరానికి కావలసిన ధాన్యాన్ని తప్పక నిల్వ ఉంచుకోవాలి. ప్రజారక్షణ దళం ప్రతి యింటికి పోయి యీ అవసరాన్ని గూర్చి బోధించాలి. అప్పులు, శిస్తు బకాయిలు, కవులు (మక్తాలు, కోలు) వసూళ్ళను వాయిదా వేయమని ఆందోళన గావించాలి.

(4) ఆ గ్రామం మొత్తానికి కావలసిన కిరోసిన్, అగ్గిపెట్టెలు, కాగితం, వస్త్రధారం, వ్యవసాయపు పనిముట్లు, మొదలైనవి యేడాదికి యెన్ని కావాలో ఆహారసంఘం అంచనా వేసి, వాటిని సప్లయి చేయవలసినదిగా ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్లాలి; ఆందోళన చేయాలి. ఈ లోగట్టాను ప్రజా రక్షణకళం తయారుచేయాలి. ప్రతి కుటుంబానికి నెలకు యెంత సరుకు కావాలో వలంటీర్లు లెక్కలను తయారుచేసిన దానినిబట్టి, యీ సరుకును గ్రామస్థులకు రేషనింగు ప్రకారం అమ్మాలి.

మెట్టగ్రామాల్లో - జమీందారీగ్రామాల్లో

రాయలసీమలోనూ, నెల్లూరు, కొన్ని ప్రాంతాలలోనూ, సమస్య మరొకరూపం దాలుస్తుంది. అక్కడ పంటలు తక్కువ కాబట్టి ప్రజలకు కావలసినంతగా ఇతరచోట్లనుండి దిగుమతిచేసుకోవాలి. రాయలసీమలో ఈ ఏడాది భయంకరమైన కరువుకూడా వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం శనశేమీ పట్టనట్లుగా ఉరుకొంది. ప్రజలందరూ ఏకమై ఆందోళన చేసినగాని ప్రభుత్వాన్ని కొంగదీయులేము. జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, మొదలగు స్థానిక సంస్థల సహాయాన్ని కూడా ఇక్కడ పొందవచ్చును. ఇక్కడ ఈ క్రింది విధంగా పనిచేయాలి.

(1) ఈ ప్రాంతాలలోని ధాన్యాన్ని అధిక లాభాలకు గాను ఇతరచోట్లకు ఎగుమతి కానీయకూడదు. వలంటీర్లు ఆ దుర్వినయమై తగు జాగ్రత తీసుకోవాలి.

(2) వెంటనే ఈ క్రింది పనులు ప్రభుత్వం జరుపునట్లు ఆందోళన చేయాలి.

[ఎ] శిస్తులకు, వి[illegible]ాలకు, నిల్వ చేసుకొన్న ధాన్యాలను శిస్తులకు, మక్తాలకు, అప్పులకు జప్తు చేయకూడదు.

[బి] వర్షాలు లేకగాని, యితర కారణాలవల్లగాని పంటలు పండకపోయినపుడు ఆ ప్రాంతాలలోని శిస్తు వసూళ్ళను నిలుపుచేయాలి.

(3) జమీందారులు, ప్రభుత్వానికి యివ్వవలసిన శిస్తు బకాయిల వసూళ్ళను యుద్ధానంతరం వరకు నిలుపుచేయాలి. అదేవిధంగా షావుకార్లకు రైతులు, కూలీలు ఇవ్వవలసిన అప్పుల వసూళ్ళు ఆపు చేయాలి.

కరువు నివారణోపాయాల్ని వెంటనే అమలు జరపాలి. ఉత్పత్తి, ఆహార పదార్థాల పెంపొందించడానికి అవసరమైన చెరువులు, మైనర్ ప్రాజెక్టులను కరువు పనులుగా నిర్మించాలి.

(4) ఆహార పదార్థాలను కొనడానికి తగిన శక్తిలేని రైతులకు, కూలీలకు ఆ ప్రాంత ఆహార సంఘాలపై ప్రభుత్వం వడ్డీ లేకుండా అప్పులు యివ్వాలి. ఈ అప్పులు యుద్ధానంతరంవరకు వసూలుచేయరాదు.

(5) పంటలను అధికంగా పండించడానికిగాను ప్రభుత్వం రైతులకు ఎరువులను, వారికి అందుబాటులో వుండే ధరలకు సప్లయి చెయ్యాలి.

కామ్రేడ్ నండూరి ప్రసాదరావు

తింటానికి తిండి, చేయటానికి పని

రాయలసీమలో కరువైనాయి

— రాటకొండ నరసింహారెడ్డి

[illegible] చాలాచోట్ల మెట్ట పంటలే [illegible]. ఆ సారి 6 జిల్లాలలోనూ యేశాది [illegible] చూచి, [illegible] దున్నలేదు. [illegible] వేయలేదు. వేసిన పైర్లు కొద్దిన్నీ నేలంటి [illegible] గింజలేదు; చేనులో పని [illegible] పల్లెలు వల్లెలే [illegible]. [illegible] "అక్షమై యేళ్ళకు ముందు పెద్ద కరువు [illegible] ఏళ్ళ [illegible] ఏళ్ళ [illegible] అంటున్నారు.

బళ్ళారి జిల్లాలో పరిస్థితి

[illegible] విడుకట్టి పంటపెట్టేది యున్నదూ [illegible] ప్రజల బ్రతుకు పూర్తిగా వానలమీదే నిల్చింది. [illegible] వరుడు పంటలు పోయినాయి. [illegible] బ్రతుకుతెరువే పోయింది. [illegible] వ్యవసాయ కూలీలు, [illegible] కూలిచేసుకు బ్రతుకుదామని [illegible] యెన్నో మోసాలు [illegible] తిరిగివచ్చారు. బళ్ళారి, ఆదోని [illegible] కొత్త [illegible] పోయినాయి. [illegible] గ్రామాలలో [illegible] "[illegible]" గ్రామం [illegible] 'పక్కిరేణి' చెరువునుండి [illegible] ఆ చెరువూ ఎండిపోయి. చిన్న [illegible] పాలలాగ నీళ్ళు వాడుకుంటు [illegible] స్నానంచేసిన నీళ్ళు తొట్టెలో [illegible] చెరువులు కాగుతున్నాయి. ప్రభుత్వం 12 [illegible] పెట్టింది; రిలీఫు పెంటర్లను పెట్టవే [illegible] రోడ్డువనులే ;

అనంతపురం జిల్లాలో

[illegible], ధర్మవరము, మడకశిర, ఉరవకొండ [illegible] కరువు పరిస్థితులు విషమిస్తున్నాయి. [illegible] తాలూకాలో 3000 యకరముల వరిపైరు [illegible] పూర్తిగా ఎండిపోయింది. ఉద్యోగులే [illegible] చేశారు. మడకశిర తాలూకాలో [illegible] అంతా ఎండిపోయింది; ఇక మెట్ట [illegible] కళ్యాణదుర్గం తాలూకాలో మొదట [illegible] యిది వరిపంటలు విస్తారంగా వేస్తే, [illegible] వానలు లేక, అంతా ఎండిపోయింది. [illegible] ప్రాంతాలవారు ఎట్టనేలలకు కూలి దొరుకు [illegible] వస్తున్నారు. ఈ జిల్లాలో కూడా కొన్ని [illegible] కరువుంది. ఇంత కరువుంది కూడా [illegible] ఇంతవరకు ఏమీ చేయలేదు.

కర్నూలు జిల్లాలో

[illegible], ద్రోణచలము, పత్తికొండ తాలూ [illegible] నష్టపడినాయి. కోవెలకుంట్ల తాలూ [illegible] 40,000 ఎకరాల మెట్టపైరు నష్ట [illegible] అంటే, లక్ష కుటుంబాలకు నెల తిండి [illegible] ఇతర తాలూకాలలో ఇంతకన్న ఎక్కువే [illegible] తాలూకాలో కూడా కొంతనష్టం. [illegible] తాలూకాలో సాధ్యం ఏక్కు పూర్తిగా నష్ట [illegible] జిల్లాలో కరువింత తీవ్రంగా ఉన్నా, [illegible] ఉంది. జిల్లాబోర్డువారు మ్యాకము [illegible] 30 కుంటలు, 15 రోడ్లు రిపేర్లు పెట్ట [illegible].

కడపజిల్లాలో

[illegible] తాలూకా చాలా అన్యాయంగా ఉంది. [illegible]

లలో పాల్గొన్నారని, ప్రజలపై కనిపట్టినారు ఉద్యోగులు. జమ్మలమడుగు, కడప, పొద్దుటూరు తాలూకాల్లో కూడా పైర్లు పూర్తిగా పోయినాయి. కాలువ పారే ప్రాంతాలు తప్ప, తతిమ మెట్టప్రాంతాలంతా నష్ట పడినాయి. ప్రభుత్వ మేమీ చేయలేదు.

చిత్తూరు జిల్లాలో

మదనపల్లెతాలూకా, వాయల్పాడు, కుప్పం, పుంగనూరు, చిత్తూరు, ప్రాంతాలలో కొంతభాగం పంటలు పోయినాయి ఇతరచోట్ల యెస్టేటుదార్ల, దేవస్థానము వారి, దోపిడీలకు రైతులు బలి అవుతున్నారు. మదనపల్లి తాలూకాలో కరువు నివారణపనులు ప్రారంభించకపోతే వ్యవసాయ కూలీలకు, కడతరగతి రైతులకు చాలా కష్టము

జాడ్యాలు ప్రబలినాయి

ఈ కరువు కాటకాలలో పుడుతున్నాయి, కలరా, ప్లేగులు, వస్తులుండి, నుక్కిపోయిన జనములో ఈ రోగాలు, ఎండగాలిన కారడవిలో విప్పంటుకున్నట్లు, అంటుకొంటాయి. అనంతపురం, బళ్ళారి, కర్నూలు జిల్లాలలో కలరా పొడచూపింది. చిత్తూరుజిల్లా కుప్పం ప్రాంతాలలో ప్లేగు ఇల్లుకట్టుకొని కాపురంది, నవ యానికి, కడుపుమంట లొకవక్క, కలరా, ప్లేగు లొకవక్క; అపానుతాంబులు నెత్తిన- దేశం అల్లకల్లోలమై అరాజకమౌతూంది.

ప్రజానైక్యతే పరిష్కారం

ఈసమస్యను గురించి చర్చించటానికి డిసెంబరు 25 వ తేదీన, అన్ని జిల్లాల ప్రతినిధులు, అనంతపురంలో సమావేశమై "రాయలసీమ కరువు ఆహార కమిటీ"ని ఏర్పాటుచేయటానికి అర్గనైజింగు కమిటీని నిర్ణయించాము. కర్నూలు, బళ్ళారి, అనంతపురం జిల్లాలలో, జిల్లా తాత్కాలిక కమిటీలు ఏర్పడ్డాయి. అన్ని వర్గాలు, సంస్థలు కలిసి ఏర్పాటయిన కమిటీలివి. కర్నూలు, బళ్ళారి కమిటీలలో ముస్లింలీగు, కాంగ్రెసు, వ్యాపారసంస్థ, పి. ట్రేడు యూనియన్, [illegible] స్టోర్సు, రాయలసీమ మహాసభ, రైతుసంఘాలు, రాయలసీమ [illegible] — ఈ సంస్థల ప్రతినిధులు, మునుపు కరువునివారణ కమిటీలో పనిచేసినవారు, ఇతర ప్రముఖులు—వున్నారు. ప్రతితాలూకాకు ఒక వర్కరున్నారు. ఇదేరీతిగా అన్ని జిల్లాలలోను కమిటీల నేర్పర్చి జిల్లాకు ముగ్గురిని చొప్పున రాయలసీమ కమిటీని ఎన్నుకొని పనిచేయాలి

ఆర్థిక అవసరాలు

(1) కరువు ప్రాంతాలలో ప్రభుత్వం వెంటనే "కరువు నివారణ పనులను ప్రారంభించాలి. ఇంకా పెన్షు వర్కులే ఉండటం దుర్భరం.

(2) కూలీలకు ప్రతిదినం కూలిగా ధాన్యమే ఇవ్వాలి. వారాని కొకసారి కొంత డబ్బు యివ్వాలి. కూలి యిప్పటి ధరల కనుగుణ్యంగా వుండాలి.

(3) పంటలు నష్టమైన ప్రాంతాలలో పూర్తి రెమిషన్ యివ్వాలి.

(4) రాయలసీమ రైతుల, కూలీల అప్పులపై యుద్ధానంతరంవరకు మారటోరియం యివ్వాలి.

(5) కల్లు, సారా, గంజాయి, మున్నగు మత్తు పదార్థాల అమ్మకం నిల్పివేయాలి.

(6) కరువు నివారణ పనులలో, కంకర కొట్టడం మాత్రమేకాక రైతుల కనుకూలమైన చెరువులు, కుంటలు, కాలువలు కొత్తవి తవ్వటం, పాతవి రిపేరుచేయించటం, అనూ ప్రాంతాలలో అనుకూలమైన చేతి పరిశ్రమలు నిర్మించటం జరగాలి.

(7) [illegible] పనులు వుచితంగా చేసుకునే హక్కునివ్వాలి.

(8) చిన్న చిన్న ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి. ముఖ్యంగా పేరూరు దగ్గర పెన్నారు ప్రాజెక్టు, హిందూపురం దగ్గర పెన్న - కుముద్వతీ ప్రాజెక్టు నిర్మించాలి.

(9) ఇతర ప్రాంతాలనుండి ధాన్యమును ప్రభుత్వమే తెప్పించి, తనే పంపకము చేయాలి.

(10) రాయలసీమ నుండి ధాన్యం యెగుమతులను నిషేధించాలి.

(11) సాగుకు లాయకైన బంజర్లను వ్యవసాయ కూలీలకు శిస్తులేకుండా ఇవ్వాలి.

ప్రజా సంఘాల కర్తవ్యం

వెంటనే రాయలసీమలోని ప్రజా సంస్థలన్నీ ఈ విషయంపై ఆందోళన ప్రారంభించాలి. "కరువు, ఆహారకమిటీ"ల నేర్పరిచి సభలద్వారా, రాయబారాలు, ప్రదర్శనాలద్వారాప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. కమిటీలు తమ ప్రాంతాల్లో పంటల నష్టాన్ని గూర్చి లెక్కలుతీసి, చేయవలసిన రిలీఫ్ పనులను గురించి అంచనావేసి, ప్రభుత్వానికి మెమొరాండములను పంపాలి. ధాన్యాన్ని ఎవరూ దాచకుండా వాలంటీరు సంఘాలచే కనిపెట్టించాలి పెన్షు, రిలీఫు వర్కులవద్ద, దుకాణాలవద్ద పని చేయుటకై వాలంటీరు దళాలను నిర్మించాలి. ప్రజా సంస్థలన్నీ ఇందుకు పూనుకొనవలసినదిగా కోరుచున్నాను.

19 వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ

కాకినాడ

ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో

ఈ మహాసభయొక్క ప్రధానోద్దేశాలు:

జాతీయ సంక్షోభంలో మన కార్యాచరణను పర్యాలోకించుట.

విద్యార్థి ఉద్యమంలోవచ్చిన తాత్కాలిక విభేదాలను తొలగించి, మన జాతీయవాంఛా సఫలతకై, విద్యార్థుల కర్తవ్యాన్ని స్పష్టీకరించుట.

చిత్రకళా ప్రదర్శనం, కల్చరల్ పోటీలు కూడా జరుగుతాయి కామ్రేడ్ పెరిన్ బరూవా అధ్యక్షురాలుగను, కామ్రేడ్ కె. వి. కృష్ణ ప్రారంభకులుగను ఆహ్వానించబడ్డారు.

ఇట్లు,
ఎం. రాధాకృష్ణ,
కార్యదర్శి,
రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్.

★

చిట్టివలస కార్మికుల విజయం

యుద్ధ పరిశ్రమలలో జనపనార పరిశ్రమ ఒకటి. అచ్చటి కార్మికుల్ని నిర్బంధపెట్టి, ఎక్కువ ఉత్పత్తి చేయాలనుకోవడం యుద్ధ ప్రయత్నాలకు సాధ్యం చేయడంకాదు, వాటిని కుంటుపరచడమే జరుగుతుంది.

చిట్టివలసలో ప్రభుత్వం తరపున ఒక తగవుల పరిష్కార ఆఫీసరు ఉన్నాడు. హిందువులకు ముఖ్య పండుగ అయిన భోగిరోజున, ఉదయం 11-15 వరకు కార్మికులచే పనిచేయించడానికి ఆయన ఒక పన్నాగం పన్నాడు. మిల్లు యజమానులు ప్రతి సంవత్సరం జనవరి 2, 3 తేదీలలో, ఆసంవత్సరం తాలూకు సెలవుల పట్టికను ప్రకటించి, కార్మికులకు వీలుగాని సెలవులు మార్పించుకొనడానికి అవకాశమిస్తూ ఉండేవారు. కాని, ఈ యేడు, పై ప్రభుత్వోద్యోగియొక్క ప్రోత్సాహంతో మిల్లు యజమానులు సెలవుల పట్టికను 11.1.43 న ప్రకటించారు. అంతేగాక, ప్రతి నెలకు 3 రోజులు ముందుగా, సెలవు నోటీసు అంటించాలి ఆ నోటీసుకూడా 11.1.43 ననే అంటించారు. ఈ విధంగా, కార్మికులు ఆలోచించుకోవడానికి తగిన అవకాశం లేకుండా పోయింది. పండుగరోజున కార్మికులు పనికి రావంని యుంటుందని నోటీసుకూడా అంటించబడింది. కార్మికు లిదిచూచి, తమ సంఘ యాజమాన్యాన 11.1.43 సాయంకాలం సమావేశమయారు. పండుగరోజున పూర్తి సెలవు కావాలని కోరుతూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని యజమానులకు తెలియపరచడానికి సంఘ నాయకులు వారివద్దకు వెళ్ళితే, పోలీసు సిబ్బందికి, తహసీల్దారుకు, తగవుల పరిష్కార (?) ఉద్యోగికి, కబురు పంపారు, కాని, వారు వచ్చేలోపున, కార్మికుల సంఘశక్తిని గుర్తించి, భోగిరోజున పూర్తి సెలవు యివ్వవలసి వచ్చింది. 13,14,15 తేదీలు సంక్రాంతి సెలవులని ప్రకటించారు.

కాని, పై ప్రభుత్వోద్యోగికి యిది యిష్టంలేదు. మూడు రోజులపని నష్టమయింది కాబట్టి, 16.1.43వ తేదీని కార్మికులచే అదనంగా పని చేయించాలని ప్రయత్నించాడు. ఆ రోజు శనివారం. ప్రతి శనివారం 4 గం. మాత్రమే కార్మికులకు పని. కాని ఆ రోజున 10 గంటలకాలం పనచేయాలని యితగాడి నిర్ణయం. ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘానికి 14.1.43 న తెలియజేశారు. అయితే కార్మికులందరు పండగలకు యెవరి వూళ్ళకు వారు వెళ్ళిపోయారు. అదీగాక వారు శనివారం 11-45 గంట వరకే పనిచేయాలి కాబట్టి, మధ్యాహ్నం [illegible].

ఈ యిబ్బందిని యజమానులు అర్థం చేసుకోకుండా, తగవుల పరిష్కార ఆఫీసరు చెప్పిన ప్రకారం, శనివారం 10 గంటల కాలం పనిచేయాలని నోటీసు అంటించారు. కాని, యంత్రాన్ని కదపవలసిన కార్మికుడు తిండి తినకుండా యెలా పనిచేయగలడు ? కనుక [illegible] గంటలు మాత్రమే పనిచేసింది.

ఈ ఘటనవల్ల మిల్లు యజమానులు, ప్రభుత్వోద్యోగులు, ఒక విషయాన్ని తెలుసుకోవలసి యుంది. కార్మికుల్ని బలవంతపెట్టి, వారి నిత్యావసరాలేవో తెలుసుకోకుండా వారిచే అధికోత్పత్తి చేయించడం సాధ్యంకాదు.

రామచంద్రపురంలో

[illegible] 16వ తేదీన రామచంద్రపురం (తూర్పు గోదావరి) పంచాయతీబోర్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు, ఎల్లయ్య అనే మ్యునిసిపల్ కార్మికుని, ఎవరో వ్రాసిన రిపోర్టు ఆధారంపై అన్యాయంగా సస్పెండ్ చేశారు. కాని రెల్లి-మాదిగలు కలిసి, యెవరూ వాని పనిలో ప్రవేశించకూడదని నిశ్చయించుకున్నారు. శానిటరీ యిన్‌స్పెక్టరు తానుచేసిన పొరపాటును దిద్దుకొని ఎల్లయ్యను తిరిగి పనిలో చేర్చుకున్నారు.

(3 వ పేజీ తరువాయి) స్పృహలేదు దానికి.

"ఏం యెవరన్నా వున్నారా మీ వాళ్లు ? వాళ్ల నిక్కడికి రమ్మని కబురు పంపుతాను."

"అబ్బాస్ సాహెబుని రమ్మని కబురంపండి. అదిరి పడింది, ముసల్మానుని పిలుస్తాడేమో అని నర్సు.

"ఎక్కడుంటాడతను ?"

"పెద్దబజార్లో దేవిడీదగ్గర వక్లదుకాణం," అన్నాడు మునిగిపోతున్న ప్రాణాలతో.

"పరేలే యిప్పుడే వస్తాడు. మవ్వు నిద్రపో," అని నర్సు కబురు పంపడాని కెళ్లింది.

"భారతదేశ పార్టీచరిత్రలో నూతనసాంప్రదాయాన్ని స్థాపించాం"



కామ్రేడ్ సుందరయ్య

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రరాష్ట్ర కమిటీ యాజమాన్యాన 21-1-43 తేదీ, సాయంత్రం 3 గంట [illegible] కార్యాలయంలో, లెనిన్ 19 వ స్మారక దినోత్సవం జరిగింది. రాష్ట్ర కమిటీ ప్లీనంకు సమావేశమైనవివిధ జిల్లాల పార్టీ ప్రతినిధులు, పార్టీ సహాయపరులు, హాజరయ్యారు. [illegible] వ్యతిరేక గీతాలతో సభ ప్రారంభమయింది. భారత కమ్యూనిస్టుపార్టీ [illegible] కమిటీలో సభ్యుడైన, కామ్రేడ్ సుందరయ్య లెనిన్ [illegible] యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తు, [illegible] 1924 వ తేదీని కామ్రేడ్ స్టాలిన్ తీసుకున్న [illegible] ప్రతిజ్ఞను చదివి వినిపించారు. ఇందులో [illegible] పార్టీ స్వచ్ఛతను, గౌరవాన్ని, కాపాడాలని [illegible] రష్యన్ కమ్యూనిస్టుపార్టీ గత 19 సంవత్సరాలలో యేవిధంగా నెరవేరుస్తున్నదో, కామ్రేడ్ సుందరయ్య వివరించారు. సోవియట్ యూనియన్‌లో మాత్రమే గాకుండా ప్రపంచమంతట వేర్వేరు కమ్యూనిస్టుపార్టీలు ఏవిధంగా స్టాలిన్ తీసుకున్న ప్రతిజ్ఞను నెరవేరుస్తున్నాయో, వివరించారు. సోవియట్ యూనియన్‌పై యుద్ధం చేస్తూన్న ఫాసిజం, ప్రపంచ ప్రజలందరికీ నేడు యెలా శత్రువో గ్రహించి, చైనా, ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్సు, ఇండియా మొదలైన దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు, యీ దురాక్రమణను యెదుర్కొనడానికి ప్రజలందరినీ సమీకరిస్తూ, స్టాలిన్ తీసుకున్న ప్రతిజ్ఞను యే విధంగా నెరవేరుస్తున్నాయో కామ్రేడ్ సుందరయ్య స్పష్టం చేశారు.

కామ్రేడ్ స్టాలిన్, పార్టీ ఐక్యతను కాపాడి, పార్టీ

'అంతర్జాతీయపార్టీలో ఆంధ్ర కమిటీకి అర్హతవుంది'

విధుల్ని నెరవేర్చాలని శపథం తీసుకున్నారు. ఈనాడు పార్టీ ఐక్యతపైననే ప్రపంచ ప్రజల ఐక్యత ఆధారపడి యున్నది కాబట్టి, మన దేశంలోకూడా పార్టీ ఐక్యతను కాపాడవలసి యున్నదని కామ్రేడ్ సుందరయ్య చెప్పారు.

శ్రామికవర్గ నియంతృత్వాన్ని (సోవియట్ యూనియను) కాపాడుతామని ఆనాడు స్టాలిన్ శపథం తీసుకున్నారు. ఈ రోజున, శ్రామిక వర్గ నియంతృత్వాన్ని కాపాడడం, వివిధ దేశాలమధ్య ఐక్యతను కాపాడడంపైననే ఆధారపడియుందని స్పష్టీకరించారు.

ఎర్రసైన్యాన్ని బలపరచి, పెంపొందించడం కామ్రేడ్ స్టాలిన్ తీసుకున్న ప్రతిజ్ఞలో ఒకభాగం. ఈరోజున సోవియట్ యూనియన్‌లో, స్టాలిన్ నాయకత్వాన, ఎర్రసైన్యం ఏ విధంగా ప్రపంచ ప్రజలందరి స్వాతంత్ర్యం కొరకు పోరుసల్పుతూందో కామ్రేడ్ సుందరయ్య తెలిపారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ యొక్క సిద్ధాంతాలకుకట్టుబడి యుంటామని, మన ప్రాణాలను పణంగా పెట్టయినా ఆ వాగ్దానం అందుకు దామనీ, కామ్రేడ్ స్టాలిన్ ఆరోజున వాగ్దాన మిచ్చారు. ఆవాగ్దానాన్ని యీ రోజున వివిధ దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలు ఏవిధంగా నెరవేరుస్తున్నాయో వివరించారు.

తరువాత, మన ఆంధ్రరాష్ట్రంలో పార్టీ, కామ్రేడ్ స్టాలిన్ తీసుకున్న ప్రతిజ్ఞను నేడు ఏ విధంగా నెరవేరుస్తూందో సుందరయ్య తెలియపరిచారు. "ఒకవైపు పోలీసుల దారుణ నిర్బంధ విధానం, మరొకవైపు ఫాసిస్టు దురాక్రమణ దారుల ప్రమాదం, దేశాన్ని అతిక్లిష్టపరిస్థితులలో ముంచివేస్తూంటే, స్వాతంత్ర్య పోరాటాన్ని సరియైన మార్గంలో నడువవలసిన కాంగ్రెసు నాయకులు జైళ్లలో మ్రగ్గుతూంటే, ఈ భారమంతా నేడు కమ్యూనిస్టుపార్టీపై బడింది. దీన్ని ఆంధ్రపార్టీ ఏవిధంగా, ఎంతవరకు నిర్వహించిందో, పరిశీలించినమీదట మనం లెనిన్ నిర్మించిన పార్టీలో సభ్యులుగా ఉండడానికి అర్హతను కలిగియున్నామని రుజువౌతుంది. ఉదాహరణకు: దారుణమైన నిర్బంధ విధానానికి మనపార్టీ గురిఅవుతూన్నప్పటికీ, దేశశత్రువులు మనపై అనేకనిందలు మోపుతూన్నప్పటికీ, ధైర్యంతో మనం మనపంథాను ప్రజలమధ్య ప్రచారంచేస్తున్నాం. రెండో విషయం, మూడు నెలల కాలంలో పార్టీపత్రిక 8000 నుంచి 9000 కు పెరిగి, 2000 గ్రామాలలో వ్యాప్తిచెందింది, మన పత్రికపై విపరీతమైన దుష్ప్రచారం సాగుతూన్న రోజులలో ఇంత అభివృద్ధి గణించగలిగింది. మూడవ విషయం, పార్టీ వ్యతిరేకులు రైతాంగంలో వ్యతిరేకప్రచారం చేస్తూన్నప్పటికి, ఒక నెల రోజులలో అన్నిజిల్లాలలోను, సుమారు 55,000 మంది రైతుల్ని రైతుసంఘాలలో [illegible] గలిగాము. పార్టీ [illegible] రు. 69,000 [illegible] వాగ్దానా లున్నాయి. [illegible] భారతదేశ పార్టీ చరిత్రలో [illegible] దాయం. మరొక విషయమేమంటే, [illegible] సభ్యులెందరో, తమకున్న [illegible] పార్టీకి [illegible] పాలెం, కాటూరు (కృష్ణా), గ్రామాల [illegible] రైతులతోను, కూలీలతోను, కలిసి [illegible] చేసి [illegible] వాటిపల్లవర్ [illegible] నిధికి యిచ్చారు. [illegible] పార్టీలని వారు [illegible] గా ప్రజలకు [illegible].

అంతటంతొ మనపార్టీని [illegible] చేయడానికి యే యే కర్తవ్యాలను నెరవేర్చాలో [illegible] ప్లీనం సమావేశంలో నిర్ణయించబడుతుందని కామ్రేడ్ సుందరయ్య ఉపన్యాసాన్ని ముగించారు.

ఉపన్యాసం ముగిసిన తరువాత కమ్యూనిస్టు అంతర్జాతీయ గీతాన్ని కామ్రేడ్సు పాడారు. విప్లవ గీతాల, జయజయ ధ్వనుల మిన్నుముట్టుతూవుంటే, కామ్రేడ్ సుందరయ్య ఎర్రజెండాను ఎగురవేశారు.

భారత కమ్యూనిస్టు పార్టీ, బెజవాడ సిటీ కమిటీ యాజమాన్యాన 21 వ తేదీ సాయంత్రం [illegible] గం. లకు హనుమంతరాయ గ్రంథాలయంలో [illegible] సభ జరిగింది. కామ్రేడ్ ఎం. [illegible] (గుంటూరు జిల్లా కమిటీ కార్యదర్శి,) అధ్య [illegible] ఉపన్యాసకులు : కామ్రేడ్సు [illegible] జగదాంబ, పోతురాజుగారలు. రాత్రి [illegible] ఆ గ్రంథాలయ హాలులోనే "దేశభక్తులు", "[illegible]" "కొరియా స్వాతంత్ర్య ఘోష" అను నాటికలు [illegible] ర్శింపబడ్డాయి. సుమారు 3000మంది ప్రేక్షకులువచ్చారు.

ఐక్యతే విజయ సాధకము

ఒంగోలు మ్యునిసిపల్ అధికారులు రెండు నెలల నుండి పనివాళ్ళకు కరువుభత్యం యివ్వకపోవడంవల్ల మ్యునిసిపల్ పనివారు గత మాసం 29 వ తారీకున 15 [illegible] నోటీసు యిచ్చారు. పనివాళ్ళను బెదరించడానికి, యితర చోట్లనుండి పనివారిని తెప్పించి పనిచేయించడానికి అధికారులు ప్రయత్నించారు. కాని పనివారంతా చెక్కుచెదరక, ఐక్యతతో వుండడంవల్ల యీ తంత్రాలేమీ ఫలించలేదు. ఈ నెల 12 వ తేదీని అధికారులు లొంగిరాక తప్పిందికాదు. ఒక్కొక్క మనిషికి మూడేసి రూపాయీల చొప్పున రెండు నెలల భత్యం యిచ్చారు. కార్మికుల ఐక్యతా ప్రభావానికిది మరొక నిదర్శనం.

మరొక విజయం

ఒంగోలు తాలూకాలో రాజుపాలెం అనేచోట మూవర్ అనే ఎరువుతో రాగి ధాన్యం పండించు కొంటారు. ఈ మూవర్‌ని వ్యాపారస్తులు బస్తా 48 రూపాయీల చొప్పున అమ్మి ప్రజలకు చాలఇబ్బంది కలిగిస్తున్నారు. అక్కడి వ్యవసాయకూలీలలో పని చేసే కామ్రేడ్ మూవర్ కంపెనీ యజమానుల దగ్గరకు వెళ్లి ప్రజల ఇబ్బందుల్ని వివరించి, బస్తా రు. 24-8-9 చొప్పున అమ్మేటట్లు చేశారు.

బందరు - నాగాయిలంక మోటారు వర్కర్ల యూనియన్

ఈ నెల 16 వ తేదీని బందరు బస్ స్టాండులో బందరు - నాగాయిలంక బస్ వర్కర్లు సమావేశమై తమ యూనియన్‌ని స్థాపించుకొన్నారు. సభకు 31

వార్తలు - విశేషాలు

●

మంది వచ్చారు. ఏలేశ్వరపు సత్యనారాయణగారు అధ్యక్షులు; కామ్రేడ్ కోనేరు రాజగోపాలరావు యూనియన్ నిర్మాణాన్ని గురించి వుపన్యసించారు. కార్మికులు సంఘటితమైతేనే శ్రమ ఫలించగలదని, నేటి ఆహార సమస్య మొదలైనవి పరిష్కరించుకొని శాంతి సుఖాలను అనుభవించగలరని, చెప్పారు. ఐక్య సంఘటనకు పూనుకొన్న యీ కార్మికులకు మా విప్లవ అభివందనాలు.

యం. యస్. యం. రైల్వే పనివారల 16 వ వార్షిక సమావేశం

ఈ నెల 16, 17, 18 తేదీలలో యం. యస్. యం. రైల్వేపనివారల వార్షిక సమావేశం రాజమండ్రిలో జరిగింది. రెండువందల మంది ప్రతినిధులు వచ్చారు, 16 వ తేదీని, విషయ నిర్ణయ సభలో కార్మికుల కష్టాలను గురించి, కోరికలను గురించి తీర్మానాలు తయారు చేశారు. రాజకీయ తీర్మానాలు కూడదని కలక్టరు ఆర్డరు చేయడంవల్ల, రాజకీయ తీర్మానాలేవీ చర్చకురాలేదు. 17 వ తేదీ మధ్యాహ్నం గురుస్వామిగారి అధ్యక్షత క్రింద మహాసభ ప్రారంభమయింది; వీరు కలక్టరుఆర్డరును ఖండించారు. కార్యదర్శిగారు తన నివేదికను చదివారు. ఈ సంవత్సరం యూనియన్ సభ్యత్వం 12, 201; గత సంవత్సరం కంటె 45% హెచ్చు అన్నమాట. యూనియన్‌లో పది బ్రాంచిలున్నాయి. 1941-42 సంవత్సరానికి రాబడి 10,378 రూపాయీలు.

తరువాత ఎన్నికలు జరిగాయి. కామ్రేడ్లు గురుస్వామిగారు అధ్యక్షులు. వి. వెంకటేశ్వర్లు, మహమ్మద్ అబ్దుల్లాగారు ఉపాధ్యక్షులు. కె. యల్. నరసింహంగారు కార్యదర్శి. దేవసుందరం, రహింగార్లు సహాయ కార్యదర్శులుగా ఎన్నుకోబడిరి.

ఇదేనా అధిక ఆహారోత్పత్తి ?

అమృతలూరు (గుంటూరు జిల్లా) గ్రామంలో, 72 మంది వ్యవసాయ కూలీలు కలిసి, ఎవ్వరికి ఏవిధమైన ఇబ్బంది కలిగించనట్టిన్నీ, ఇంతవరకు నిరుపయోగంగా పడివున్నట్టిన్నీ, బంజరుభూమికి సంబంధించిన 2 యకరాల 60 సెంట్ల డొంక నొకదానిని సాగుచేయడం ప్రారంభించారు. అధిక ఆహారోత్పత్తి గురించి లోగడ జరిగిన ప్రభుత్వ ప్రకటననుసరించే వీరికృషిని ప్రారంభించారు; కాని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటిస్తూన్నమాటలకు, చేస్తున్న పనులకు యెక్కడా సామరస్యం కుదరడంలేదు. అధిక ఆహారోత్పత్తికి ప్రజలందరూ కృషి చేయాలి, ఆ విధంగా అంతిమ విజయానికి సాయపడాలంటూ ఒకవైపు ప్రకటించడం - మరొకవైపు, ఏవైతే ప్రజల్ని ఈ కృషికి దూరంగా వుంచుతాయో - ఆ చర్యలనే ప్రత్యేకం పట్టుదలతో చేయడం. ఉదాహరణకు : అమృతలూరులో చూడండి - ఆ 72మంది వ్యవసాయ కూలీలు అధికాహారోత్పత్తికి పూనుకుంటే, పరికోతకు ముందు ప్రభుత్వంవారు సీటితీరువ క్రింద అపరాధపు పన్నుక్రింద 12—0—0 లు శిస్తువేశారు. అందుకు ఒప్పుకుంటే, యింకా యెక్కువ గుంజాలని కాబోలు, ఇద్దరి శిస్తు క్రింద 90—0—0 చెల్లించాలి. లేకపోతే పంట జప్తు చేస్తామంటున్నారు. ఏమి పేరుమీద ఈ దాడికి అర్థ మేమిటో ! ఇలాంటి చర్యలవల్ల అధికాహారోత్పత్తికి బదులు - దానికి వ్యతిరేక ఫలితం సంభవించగలదు. ఇకనైనా ఇలాంటి చేష్టలను అధికారులు మానుకోవాలి

సంక్రాంతికి కొత్త వేడుకలు

మన పల్లెటూళ్లలో సంక్రాంతి పండుగకు [illegible] పందాలు, జూదం, చిరకాలంనుంచి అలవాటు. [illegible] కలలో ప్రజలు తమకున్న స్వల్పసంపాదనను [illegible] పాడ్జేసుకోవడమే కాకుండా, తప్పతాగి, ఆరోగ్యాన్ని పాడు చేసుకొంటారు.

కాని, కృష్ణాజిల్లాలో యువజన సంఘాలు సంక్రాంతికి ప్రజలకు వనికి వచ్చే కొత్తవేడుకలద్వారా అమాయక ప్రజల్ని మంచి మార్గంలో పెట్టదలచుకున్నాయి. ఈ ఏడు మంగళాపురంలో సంక్రాంతి 3 రోజులు. చెడుగుడు, బేస్‌బాల్, టగ్‌ఆఫ్‌వార్, అంచ [illegible], మొదలైన పోటీలలో ఆ చుట్టుపట్ల గ్రామాల యువకులు ఎక్కువ వుత్సాహంతో పాల్గొన్నారు. వీరిలో, 8 మొదలు 16 ఏండ్లవయస్సుగల పిల్లలుకూడా చెడుగుడు, మారుగజాల పరుగు, 3 కాళ్ళపరుగు, మొదలైన ఆటలు ఆడారు. ఇవిచూడ్డానికి వచ్చిన ప్రేక్షకులు 1000 మంది. 14వ తేదీ రాత్రి [illegible] చెప్పారు. దీనికి సుమారు 800 మంది ప్రేక్షకులు 15 రాత్రి వరవిక్రయం నాటకం ప్రదర్శించబడింది. దీనికి 16 గ్రామాలనుండి 1500 మంది ప్రేక్షకులు వచ్చారు. ఈ కొత్తవేడుకలవల్ల ప్రజలు కోడి పందాలకు, జూదాలకు వెళ్ళలేదు. అర్థికంగా గ్రామం చాలా లాభం పొందింది. కొంత విజ్ఞానంకూడ గ్రామస్థులు పొందారు.

లెనిన్‌గ్రాడ్-లెనిన్ మహాశయుని నామోత్తరాలతో [illegible] ఆ మహానగరాన్ని గురించి ఆందోళన [illegible]. కార్మిక - కర్షక రాజ్య స్థాపన కౌలివలకు వలికిన ఆ నగరం [illegible] హస్తాలలో పడుతుందేమో అని ఆందోళన. వీర రెడ్ ఆర్మీ [illegible] ఆ పని [illegible] అనే [illegible]. అందో [illegible]. [illegible] అంతిమవిజయం పొందింది. [illegible] 18 వ తేదీని లెనిన్‌గ్రాడ్ - స్వాతంత్ర్య అభి [illegible] లెనిన్‌గ్రాడ్ - నాజీ ముట్టడినుండి విముక్తి పొందింది. ఒకవైపు నాజీరాక్షసులు తమపై [illegible] కురిపిస్తున్నా, అంతక మరొకవైపు [illegible] దాహం, [illegible] విజృంభణ తమను పీడిస్తున్నా [illegible]. పదహారు మాసాలుగ లెనిన్‌గ్రాడ్ నగర [illegible] ఆ మహానగరాన్ని మలినం కానీయకుండా [illegible]. తమ ప్రాణాలకు ప్రాణంగా, తమ ఆశయాలకు ఆధారంగా, తమ సర్వస్వంగా, దాన్ని [illegible].

ఆ మహానగరం తమ సొత్తు, తమ సోవియట్ [illegible] ఆదర్శ ఆయువుపట్టు, తమ స్వాతం [illegible] అన్న అభిమానం ఆ ప్రజలకు [illegible] తమను కన్నబిడ్డల్లాగ చూచుకుంటూ [illegible] తమ క్షేమాన్నే ఆలోచిస్తున్న ప్రజా ప్రభుత్వం వెనక నిలచివుండగా తమ కేమిభయమనే ధైర్యం [illegible] కాబట్టి; ఆ నగరవాసులు యీ పదహారు మాసాల యాతనను చెక్కు చెదరకుండా భరించగలిగారు. ఇటువంటి యోధులకు సాధ్యంకానిది యేది?

అప్పుడూ - ఇప్పుడూ

1941 సెప్టెంబరు ఎనిమిదవ తేదీని లెనిన్‌గ్రాడ్‌ని [illegible] వచ్చిన జర్మను సేన, నీవానది తూర్పు దిక్కున [illegible] ష్లిసెల్బర్గ్ పట్టుకుంది. [illegible] ఆ నగరం చుట్టూ జర్మన్ - ఫిన్లాండు సేనల వలయం పూర్తి అయింది. 'ఇక లెనిన్‌గ్రాడ్ పతనం యెంతలోమాట' అన్నాడు అక్కడి జర్మన్ సేనాధిపతి. 'బ్రహ్మ దేవుడయినా లెనిన్‌గ్రాడ్ నుంచి మనల్ని కదల్చలేడ'న్నాడు హిట్లరు. 'లెనిన్‌గ్రాడ్ ప్రజలు మలమల మాడి, చచ్చి, మన [illegible] పడవలసిందే' అని మీసం దువ్వాడు. [illegible] ప్రజలు ఆకలితో మలమల మాడారు [illegible] కాని హిట్లరుకు శరణవలేదు. ఆకలితో మాడుతూకూడా ఆయుధాలు కూడబెట్టుకున్నారు. [illegible] వీలయిన పంటలు పండించి, ఆకలి [illegible] చల్లార్చుకున్నారు. సమయం కనిపెట్టివుండి [illegible] హిట్లరు ముఠా తోక యూడించి పరుగెత్తు [illegible]. ప్రపంచ ప్రజలంతా లెనిన్‌గ్రాడ్ ఒకఆమోఘ ఆదర్శంగా నిలిచింది.

గతవారం ష్లిసెల్బర్గ్‌మీద రష్యన్లు ఒత్తిడి తెస్తున్నారని [illegible] జర్మను వలయంలో యీ దుర్గం [illegible] గా నరమ్మకి దక్షిణ గట్టుమీద, లెనిన్‌గ్రాడుకి 25 మైళ్ళ దూరంలో వుంది. ఏడాదిపైగా జర్మన్లు దీనిని ఒక గొప్ప కోటగా మార్చుకొన్నారు. ఈ ప్రాంతంలో జర్మన్ల రక్షణవ్యూహం 10 మైళ్ల వెడల్పు. విన్యావినో ప్రాంతంలో 18 మైళ్ల మందంగాకూడా, జర్మన్లరక్షణ వ్యూహాన్ని నిర్మించుకున్నారు.

విముక్తి

ఈ శీతాకాలం యింకా ముదరకముందే లెనిన్‌గ్రాడుని విడిపించాలని రెడ్ఆర్మీకి సందేశం వచ్చింది. లెనిన్‌గ్రాడ్‌గుండా ప్రవహించే నీవా నదికి పడమటినుంచి, ఆ నగరానికి ఆగ్నేయంగా వున్న వాల్ఖావ్ నదికి తూర్పునుంచి విజృంభణ ఒకేసారిగా ప్రారంభమయింది. 16 మాసాలుగా బలపరచుకొన్న జర్మన్ కోటలు ఒక వారం రోజుల యుద్ధానికి తుత్తునియలయాయి. రెడ్ఆర్మీ లెనిన్‌గ్రాడ్‌లో ప్రవేశించింది. ఈ యుద్ధంలో నలుగు జర్మన్ పటాలాలు చెల్లాచెదరయాయి; 13 వేలమంది నాజీలు చచ్చారు. వేలకొలది ఖైదీలయారు. ఈ యుద్ధాన్ని నడిపినవారిలో ముఖ్యులు జనరల్ జుకోవ్. ఇంత గొప్ప విజయం సాధించిన వీరికి సోవియట్ ప్రభుత్వం మార్షల్ పదవి నిచ్చింది. లెనిన్‌గ్రాడ్ ప్రాంతంలోని ముఖ్య రైలు మార్గాల నుంచి జర్మనులను పూర్తిగా తుడిచివేయడానికి రెడ్ ఆర్మీ యింకా ముందుకు పోతూవుంది.

లెనిన్‌గ్రాడ్ విజయం ఫలితంగా ఫిన్లాండు సేనలకు, జర్మను సేనలకు భూమిమీద సంబంధంలేకుండా

రెండవ రంగానికి ఇదే తగిన సమయము

తెగిపోయింది. ఇక్కడ జర్మనులకు ఎంత యెక్కువ అపజయాలు కలుగుతే, ఫిన్లాండు స్థితి అంత అధ్వాన్నమవుతుంది. లెనిన్‌గ్రాడ్ మర్మాన్‌స్క్ రైల్వే రెడ్ ఆర్మీ చేతిక్కడం యింక యెంతోకాలం పట్టదు. అది జరిగినవెంటనే లెనిన్‌గ్రాడ్ మొదలుకొని మర్మాన్‌స్కు వరకు యెర్రసేన విజృంభణ యింకా తీవ్రతర మవుతుంది.

ఈలోగా వెలికియిలూకి రంగంలోని యెర్రసేన నైరుతి దిక్కుగా నెవెల్ అనే ముఖ్యమయిన రైల్వే కేంద్రంమీదికి వెళుతూవుంది. ఇది లాట్వియా సరిహద్దుకు సమీపంలో వుంది. అంటే, యిటునుంచి బాల్టిక్ రాజ్యంమీద ఒత్తిడికి అవకాశా లేర్పడుతున్నాయన్న మాట.

ఉత్తర రంగంలో పరిస్థితులు యిలా ప్రోత్సాహకరముగా సాగుతూండే, మధ్య దక్షిణరంగాల్లోని పరిస్థితులు యింతకు యేమాత్రం తీసిపోవడంలేదు.

ప్రపంచ యుద్ధ సమీక్ష

వొరొనెజ్ నగరానికి దక్షిణంగా సాగుతూన్న సోవియట్ దండయాత్రల్లో రెండు సేనలు నైరుతి దిక్కుగా వాలుకి అనే రైల్వే కేంద్రంపైకి సాగాయి. ఈ రంగములో కుప్యాన్‌స్క్ అనే మరొక ముఖ్య రైల్వే జంక్షన్‌మీదికి మూడు వైపులనుంచి రెడ్‌ఆర్మీ సాగుతూంది. ఈవ్యూహంలో వాలుకికి అప్పుడే సోవియట్ సేనల వశమయింది. ఇది ఖార్కోవ్ నగరానికి కొద్ది దూరంలోనే వుంది. కడపటి వార్తలనుబట్టి చూస్తే, యీ నగరాన్ని వశపరచుకొన్న ఎర్రసేన యింకా 70 మైళ్ళు ముందుకుపోయిందని, ఖార్కోవ్‌కి 80 మైళ్ళ దూరంలోనే వుందని తెలుస్తూవుంది. అంటే ఖార్కోవ్‌కూడా నాజీచెరనుంచివిముక్తి పొందేరోజులు దగ్గర పడుతున్నాయన్న మాట.

నాజీ సేనల విచ్ఛిన్నం

ఈలోగా వోరొనెజ్ - రాస్టావ్ రైలు మార్గం మీదుగా రాస్టావ్ నగరం మీదికి వస్తున్న సేన కామెన్‌స్క్ నగరాన్ని స్వాధీనపరచుకొంది. ఈ నగరందగ్గరే వొరొనెజ్-రాస్టావ్ రైలుమార్గం డానెట్జ్ నదినిదాటుతుంది. ఇక్కడే కాకుండా ఇంకా ఇతరచోట్ల ముప్పై, నలభై మైళ్ళ పొడుగున రెడ్‌ఆర్మీ డానెట్జ్ నదిని దాటివచ్చింది దీనివల్ల డానెట్జ్ నదికి, రాస్టావ్‌కి మధ్యనున్న జర్మనులకు ప్రమాదం హెచ్చిందన్న మాట. ఈ రంగంలోనే వున్న ఉక్కు పరిశ్రమ కేంద్రం, వొరోషిలావ్‌గ్రాడ్ అనే నగరానికి అప్పుడే ఈశాన్యంనుంచి, తూర్పునుంచి ఒత్తిడి కలుగుతూంది.


ఈ విధంగా నిర్విఘ్నంగా సాగుతూన్న రెడ్‌ఆర్మీ విజయ యాత్రలో, గత రెండు మాసాల్లో వోల్గా, డానెట్జునదుల మధ్య రెండు వందల మైళ్ళ ప్రదేశం నాజీ చేతులనుంచి విముక్తి పొందింది. అంతేకాకుండా, స్టాలిగ్రాడ్‌దగ్గర నశించిపోతూన్న నాజీ సేనమాట అటుంచి, రోసోష్ - కామెన్‌స్క్ రైలు మార్గానికి, డాన్‌నదికి మధ్య, మరొక పెద్ద జర్మనుసేన రెడ్ ఆర్మీ ఆరక త్తెరలో చిక్కుకొంది. రెడ్‌ఆర్మీ దీనికి కూడా అంత్యక్రియలు చేస్తూంది. ఈ సేనలో అనేక పటాలాలు రెడ్‌ఆర్మీకి శరణన్నాయి. శరణన్నవాటికి సోవియట్ నాయకులు అభయమిస్తున్నారు. లొంగని వారిని హతమారుస్తున్నారు. అంతే కాకుండా, కుప్యాన్‌స్క్ మీదికి వస్తున్న సేన, ఆ నగరాన్ని స్వాధీనం చేసుకొన్న తరువాత, ఇంకా దక్షిణంగా సాగిపోయి, రాస్టావ్ వెనకవైపు సముద్రతీరాన్ని చేరవచ్చును. అప్పుడు ఇటువచ్చిన ఎర్రసేనకు, వోరోనెజ్ - రాస్టావ్ రంగంలోని సేనకు మధ్య మరో పెద్ద జర్మనుసేన చిక్కుకోవచ్చు. ఈ విధంగా నాజీలకు మరొక సమ్మెటపోటు తగులవచ్చును.

కాకసస్‌లో

ఇక్కడ ఇలావుండగా ఉత్తరకాకసస్‌లో ఎర్రసేన అమోఘ విజయాలు సాధించుకుంటూ, రాస్టావ్ మీదికి వస్తూంది. స్టాలిన్‌గ్రాడ్-క్రాస్నడార్ రైలుమార్గం మీదుగా వస్తున్న రెడ్ ఆర్మీ ప్రోలిటార్‌స్కాయా నగరాన్ని, సాల్‌స్క్‌ని వశపరచుకుంది. రాస్టావ్, టిఖొరెట్‌స్క్ నగరాలకు సాల్‌స్క్ ఆయువుపట్టులాంటిది. సాల్‌స్క్ ఆక్రమణలో ఉత్తర కాకసస్‌లోని జర్మను సేన తప్పించుకుపోయే అవకాశం చాల సన్నగిల్లింది. అక్కడనుంచి టిఖొరెట్‌స్క్ మీదికి పురోగమనం సాగుతూనేవుంది. రాస్టావ్ - గ్రాజ్నీ రైలుమార్గంమీదుగాను, ఆ మార్గానికి రెండువైపులా, సాగివస్తున్న రెడ్‌ఆర్మీ ఇంకొన్ని ముఖ్య విజయాలు సాధించింది. ఆర్మవీర్ అనే ముఖ్య రైలు కేంద్రం రెడ్ ఆర్మీ వశమయింది. అంతకుముందే, ఆ నగరానికి కొద్దిగా తూర్పున వున్న వొరోషిలావ్‌స్క్ వశమయింది. కడపటవార్తలుచూస్తే టిఖొరెట్‌స్క్‌కి కొద్దిమైళ్ల దూరంలోనే రెడ్ ఆర్మీ వుందని తెలుస్తుంది. ఈ విజయాల ఫలితంగా నైఋతి దిక్కుగా వున్న మైకాప్ చమురుగనులలోని జర్మన్‌సేన స్థితి దుర్భరమైంది. అక్కడ వుండడం అసాధ్యమని గుర్తించి, జర్మనులు మైకాప్‌ను వదలి పారిపోతున్నారు. టిఖొరెట్‌స్క్ ఆక్రమణ త్వరలోనే జరుగుతుంది. దానితో ఉత్తరకాకసస్‌లోని నాజీసేన, రెడ్ ఆర్మీ వలయంలో చిక్కుకొన్నట్టే భావించవచ్చును.

మొన్న లెనిన్ దినోత్సవ సందర్భంలో మాస్కో సోవియట్ అధ్యక్షుడు షెర్బకోవ్ ఉపన్యసిస్తూ, జనవరి 19 నాటికి రెండు మాసాల్లో అయిదు లక్షల మంది జర్మనులు చనిపోయారనీ, రెండు లక్షలు ఖైదీలయారనీ, 6 వేల టాంకులు, 12 వేల తుపాకులు, 3500 విమానాలు పట్టుబడ్డాయనీ, చెప్పారు.

రష్యా రంగంలో ఇప్పుడు జరుగుతూన్నది జర్మన్ల ప్లాను ప్రకారం వెనక్కిరావడంకాదనీ - రష్యన్ల ప్లాను ప్రకారం జర్మనులు ఓడిపోవడంజరుగుతూందని మన



పెద్ద బ్రిటిష్ మిలిటరీ విలేఖరి [illegible]

ఇతర రంగాల్లో

ఒక్క రష్యాలోనేకాదు ఆఫ్రికా [illegible] ఇప్పటి యుద్ధ చరిత్రలో [illegible] పొందుతుంది. ఈ వారంలో [illegible] యాలు. [illegible] తెచ్చుకూ [illegible] నాజీసేన [illegible] రంగంలో బ్రిటిష్ [illegible] ట్రిపోలిని స్వాధీనం చేసుకుంది. [illegible] జర్మను సేన ట్రిపోలినుంచి [illegible] సియావైపు పారిపోయింది. [illegible] కొద్ది సేనలతో బ్రిటిష్‌వారి [illegible] ట్రిపోలి కాని ప్రతిని [illegible] వైపు మరలించవల్సింది.

ట్రిపోలి పతనంతో [illegible] ట్యునీసియా మీదికి పోడానికి అవకాశం [illegible]. అంతేకాదు, మెడిటరేనియన్‌లోని అవకాశం [illegible] మీద [illegible] దానికి వీలు చిక్కింది. అటు ట్యునీసియాలో [illegible] రాజ్య సేనలు ఉత్తర ట్యునీసియాకు [illegible] మధ్య మార్గం కాపాడుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ట్రిపోలినుంచి రోమెల్ సేనలు వచ్చి తమను కలుసుకోడానికి [illegible]. ట్రిపోలి విజయం [illegible] తగ్గదే. కాని, యూరప్‌లో రెండో రంగానికి [illegible] మరొక మెట్టుగా వుండనే దాని విలువ. [illegible] నాశనం చేయడానికి యీనాడు యూరప్‌లో పరిస్థితులు యెన్నడూ లేనంత అనుకూలంగా వున్నాయి. సోవియట్ నాయకులుకూడా రెండవ రంగంకోసం ఎదురు చూస్తున్నారు. స్టాలిన్‌గ్రాడ్ రంగంలోని సోవియట్ సేనాధిపతి యిలా అన్నాడు: 'రెండవ రంగం ఎప్పుడు తెచ్చుకా అని ఎదురు చూస్తున్నాం. ఆఫ్రికా [illegible] యూరప్‌లో రెండవరంగానికి ఒక మెట్టు మాత్రమే. జర్మన్ సేనల్ని పడమటి రంగానికి మరలించడమే ముఖ్యంగా కావల్సింది.' కాని, ఉత్తరాఫ్రికాలో మాత్రం పరిస్థితులింకా వెనుకబాటగానే వున్నాయి. [illegible] కాలయాపనవల్ల ప్రయోజనం వుండదు. అమెరికా, బ్రిటిషు రాజకీయవేత్త లేమంటారు?

—కామ్రేడ్

తాపీ మోహన్‌రావ్

Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE